


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 22 డిసెంబర్ 2024   4 పేజీలు




### రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన

# క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి

### - సి.ఎం. కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు ముగింపు కార్యక్రమం
### - విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేత
### - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

ముఖ్యమంత్రి కప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు తీసుకరావాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సి.ఎం. కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు ముగింపు కార్యక్రమం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించి విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సి.ఎం. కప్ 2024 సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 7,8 తేదీల్లో గ్రామ పంచాయతీ, 10 నుండి 12 తేదీల్లో మండల, మున్సిపల్ స్థాయిల్లో, (మిగతా 2లో)




### రైతులు వరి పంట కాకుండా

# అరితడి పంటల వైపు మొగ్గు చూపాలి..

### - బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి..

**సూర్య -నవీపేట్**

రైతులు వరి పంట కాకుండా అరితడి పంటల వైపు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు.యాసంగిలో పంటల సాగు కోసం అలీసాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.. రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఏడు మండలాలలో గల 53793 ఎకరాలకు మండలంలోని కోస్లి గ్రామంలో గల అలీసాగర్ ఎత్తిపోతల పథకం వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులతో కలిసి పూజలు నిర్వహించి స్విచ్ ఆన్ చేసి గోదావరి జలాలను విడుదల చేశారు. అంతకు ముందు శాఖాపూర్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ ుతూ.. గతంలో నిజాంసాగర్ నుండి నీళ్లు రాక పంటలు పండించ డానికి ఇబ్బందిగా ఉన్నా సమయంలో రైతులు పడు తున్న ఇబ్బందిని చూసి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్టార్ట్ చేయడం జరిగిందని గుర్తుచేశారు. ఈ నీటిని రైతులు పొదుపుగా వాడుకున ్నట్లయితే ఈ పంటకే కాకుండా వర్షాకాలంలో నాట్లు వేసుకోవడానికి కూడా నీటిని



విడుదల చేయవచ్చని తెలిపారు. ప్రతిసారి వరి పంట వేయడం వల్ల భూసారం దెబ్బతింటుంది కాబట్టి రైతులు అరితడి పంటల వైపు ముగ్గు చూపాలని కోరినారు. హార్టికల్చర్ రాయితీని వినియోగించుకోవాలని పందిరి పంటలు దొండా, కాకర, బీర లాంటి కూరగాయలను పండించాలని తెలిపారు. పందిరి వేయడానికి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని రైతులు దరఖాస్తు చేసుకునే ఉపయోగించుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వం నిజం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వపరం చేస్తామని హామీ ఇచ్చి నడుస్తున్న ఫ్యాక్టరీని మూతపడేలా చేసిందని. 380 కోట్లు ఉన్న అప్పు నుండి తమ ప్రభుత్వం బ్యాంకర్స్ తో మాట్లాడి ఇప్పటికే 200 కోట్ల రుణాన్ని చెల్లించామని తెలిపారు. రైతులు (మిగతా 2లో)

# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**



నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్ధికి తగిన నిధులు కేటాయి ంచమని ఇటీవల అసెంబ్లీలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడిన విషయం తెలిసిందే, నియోజకవర్గ అభివృద్ధికి రావలిసిన పెండింగ్ నిధులు TUFIDC ఫండ్ 60 కోట్లు, నియోజకవర్గ అభివృద్ధి ఫండ్ 5 కోట్లు,స్పెషల్ ఫండ్ వంద కోట్లు వెంటనే విడుదల చేయాలని అలాగే నియోజకవర్గనికి ఇంటిగ్రెటెడ్ స్కూల్ మంజూరుకై ముఖ్యమంత్రి ఛాంబర్లో రేవంత్ రెడ్డికి సీనియర్ శాసన సభ్యులు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డితో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అర్బన్ నియోజకవర్గంలో రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,ప్రభుత్వ బడులల్లో మౌలిక వసతులు, ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమత్తులు, కొత్త రేషన్ కార్డ్స్ తదితర అంశా లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఇందూర్ నియోజక వర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొని పోవడానికి సిద్ధంగా ఉన్నానని, వివక్ష చూపకుండా అర్బన్ నియోజకవర్గనికి నిధులు వెంటనే విడుదల చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి విన్నవించుకున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కావలిసిన నిధులు త్వరలో మంజూరు చేస్తాం అని సుదర్శన్ రెడ్డి సమక్షంలో మాట ఇవ్వడం జరిగిందన్నారు.

### జిల్లా అధికారుల సమన్వయంతో

# కామారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపిస్తా

### - మున్సిపల్ కమిషనర్ స్పందన

**సూర్య కామారెడ్డి**



గత రెండు రోజుల క్రితమే కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ స్పందన సూర్య దినపత్రికతో మాట్లాడుతూ కామారెడ్డి పట్టణం మున్సిపాలిటీకీ ఎంతో పేరు ఉందని అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీల్లో ముందు వరుసలో ఉందని దానిని స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియతో కలిసి అధికారుల సమన్వ యంతో సిబ్బందితో అన్ని శాఖల అధికారులతో కలిసి పని చేస్తామని మున్సిపల్ కమిషనర్ స్పందన అన్నారు. ఇవాళ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆమెను కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చినట్లు ఆమె తెలిపారు.

# రక్త దానంతో మరొకరికి ప్రాణదానం

### - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

రక్త దానంతో మరొకరికి ప్రాణదానం అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని జిల్లా వ్యవసాయ శాఖాధికారి కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఉద్యోగుల మెగా రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., రక్తదానం తో మరొకరికి అత్యవసర సమయంలో ప్రాణదానం చేసిన వారమవుతామనీ అన్నారు. ప్రతీ ఒక్కరు ప్రతీ ఆరు మాసాలకు ఒకసారి రక్తం దానం చేయవచ్చని తెలిపారు. బ్లడ్ బ్యాంక్ లో రక్తాన్ని నిలువ చేయడం జరుగుతుం దని, అత్యవసర సమయంలో వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయశాఖ ఉద్యోగులు రక్తదాన శిబిరంలో పాల్గొంటున్నారని జిల్లా వ్యవసాయ అధికారి తిరు మల ప్రసాద్ తెలిపారు. సుమారు 60 యూనిట్ల రక్తం సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న, టీ.ఎన్.జి. ఒ.అధ్యక్షులు వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ, పలుశాఖల ఉద్యోగులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి

(మొదటి పేజీ తరువాయి)

16 నుండి 21 వరకు జిల్లా స్థాయిల్లో క్రీడలు నిర్వహించడం జరిగాయని, 8000 మంది క్రీడాకారులు గ్రామ స్థాయిల్లో 13 ఈవెంట్లలో పాల్గొన్నారని, ఒకవేయి మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో కామారెడ్డి జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్ రివెంట్లల్లో విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, క్రమశిక్షణ అంకిత భావం కలిగి ఉంటే క్రీడల్లో రాణిస్తారని తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో రాణించాలని తెలిపారు. ఓడిన వారు క్రుంగిపోకుండా మరోమారు క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలని అన్నారు. కష్టపడి చదవాలని ఏదో ఒక ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని అన్నారు. మత్తు పానీయాలకు, డ్రగ్స్ బారిన పడకూడదని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ., గ్రంథాలయాల్లో చదువుకొని 245 మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సంపాదించారని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుండే గ్రంథాలయాల్లో చదవాలని సూచించారు. సెల్ ఫోన్ ల బారిన పడకూడదని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ, హార్డ్ వర్క్ చేయడం ద్వారా రాష్ట్ర స్థాయి పోటీల్లో అవకాశం వచ్చిందని, మరింత కృషిచేసి రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలవాలని అన్నారు. అనంతరం విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి జగన్నాథ్, అథ్లెటిక్ జనరల్ సెక్రటరీ హరిలాల్, పలు పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పి.ఈ.టీ.లు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత సామాజిక కార్యక్రమాలలో ముందు ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



యువత సామాజిక కార్యక్రమాలలో ముందుండాలని మండలంలోని రామేశ్వర్ పల్లి మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి సూచించారు. శనివారం గ్రామంలో ఉన్న హనుమాన్ భజన మండలికి గ్రామానికి చెందిన తక్కల్ల బాపురెడ్డి తనయుడు తక్కల్ల నిరంజన్ రెడ్డి కార్డు లెస్ మౌత్ పీస్ ల కొరకు 12 వేల రూపాయలను విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా అడిగిన వెంటనే హనుమాన్ భజన మండలికి తన వంతు సహాయం అందించిన నిరంజన్ రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకేంద్ర అధ్యక్షుడు తక్కల్ల రవీందర్ రెడ్డి, నాయకులు సామల రాజేశ్వర్ రెడ్డి ఉన్నారు

## ప్రారంభానికి ముస్తాబైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నూతన భవన ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రానున్నట్లు అధికారులు తెలిపారు. నేడు రెంజల్ మండల కేంద్రంలో ఆదివారం రోజున నూతన నిర్మాణం చేసిన ఆసుపత్రికి కోటి 56 లక్షల రూపాయల మంజూరు కావడంతో భవనాన్ని పూర్తిచేసిన దానిని స్థానిక మాజీమంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో కలిసి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రారంభించటం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో ఏర్పాట్లను సుందరంగా ముస్తాబు చేపట్టారు.

## పెంచిన మెస్ ఛార్జీలకు అనుగుణంగా అందించాలి

**సూర్య రెంజల్ :**



ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా భోజనాన్ని అందించాలని ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ అన్నారు. శనివారం రెంజల్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్నటువంటి భోజనాన్ని ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మెస్ ఛార్జీలను పెంచడం జరిగిందని, దానికి తగిన మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఆయన సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న సమయంలో అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు ఆయన వెంట సూపరిటెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ అర్షియా నజమా, వార్డెన్ అయేషా జమీల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు కాంగ్రిజెంట్ సాఫ్ట్ వేర్ ఉద్యోగుల వితరణ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని మల్లుపల్లి తండాలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఉండే విద్యా వస్తువులను కాంగ్రిజెంట్ సాఫ్ట్ వేర్ ఉద్యోగులు శనివారం వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియంలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉండే విద్యా వస్తువులను అందించడం జరిగింద న్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గణితం పట్ల విద్యార్థుల భయాందోళనకు గురి కావద్దు

**సూర్య రెంజల్**



విద్యార్థులు గణిత శాస్త్రం పట్ల భయాందోళనకు గురికా వద్దని మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు అన్నారు. శనివారం రెంజల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, రంగోలి, పాటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు గణితశాస్త్రం పట్ల భయాందోళన చెందకుండా, గణితాన్ని మక్కువగా చేసుకుంటే విజయానికి తొలిమెట్టవుతుందన్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయులు అరుణ్, కిషోర్ కుమార్, జగదీష్, గంగాధర్ గంగాధర్, భూమయ్యప్ప, శేఖర్, సుధాకర్, గంగాధర్, నరేందర్, ముత్తయ్య, షర్ఫోద్దీన్ విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

**- రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్**

**సూర్య,లింగంపేట్**



హైదరాబాద్ డిసెంబర్ 20 న పార్లమెంటులో అంబేద్కర్ ను అవమానించే విధంగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేసి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్ అన్నారు.శనివారం లింగంపేట్ విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించిన అమీషాను భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వానికి మద్దతు తెలుపుతున్న చంద్రబాబు నాయుడు,బీహార్ సీఎం నితీష్ కుమార్ లు వెంటనే మద్దతులను ఉపసంహరించు కోవాలని కోరారు.

## ఎయిడ్స్ నిర్మూలనకు ప్రజల ను చైతన్యవంతులుగా చెయ్యడమే లక్ష్యం

**- లింక్ వర్కర్ హరి ప్రియ**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎయిడ్స్ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాల ంటే విస్తృత అవగాహన కల్పించడంతో పాటు ప్రజలను చైతన్యవంతులు చేయడమే మార్గమని లింక్ వర్కర్ హరి ప్రియ అన్నారు. ఎయిడ్స్ నియంత్రణ లో భాగంగా కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి డివిజన్ లోని నాగిరెడ్డి పేట మండల కేంద్రంలో ,ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో లింక్ వర్కర్ హరిప్రియ మాట్లాడుతూ ఆయా కూడళ్లలో ఎయిడ్స్. వ్యాప్తి, నివారణ, విద్యార్థుల పాత్ర తదితర అంశాలను తెలియజేశారు. అనంతరం ఎయిడ్స్ పై మాట్లాడుతూ ప్రతి ఏటా ఎయిడ్స్. అవగాహన సదస్సు లు కల్పించడంతో పాటు బాధితులకు సానుభూతి తెలుపుతూ వారిని అక్కున చేర్చుకోవాలని వారికి ధైర్యం కల్పించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు, ఏయిడ్స్ నివారణ అవగాహనతోనే సాధ్యమ న్నారు. ఇది ప్రాణాంతక వ్యాధి కాదని, దీర్ఘకాలిక వ్యాధుల్లోకి పరిగణిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వరి పంట కాకుండా ఆరితడి పంటల వైపు మొగ్గు చూపాలి..

(మొదటి పేజీ తరువాయి)

చెరుకు పంటను పండిస్తే ప్రభుత్వ ఆధీనంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీని నడిపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, గడుగు గంగాధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగిటి రామచందర్, శ్రీనివాస్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, బాలరాజు గౌడ్ తో పాటు ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



## ఇంధన పొదుపు పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

ఇందన పొదుపు ముగింపు వారోత్సవాలు తేదీ 21.12. 2024 నాడు టీజీ రెడ్కో ఆధ్వర్యంలో ఇంధనా పొదుపు పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం %గ్రూం%, గుపనపల్లి నిజామాబాద్ స్కూల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి మేమెంటోలు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తరగని ఇంధన వనరులను ఉపయోగం చుకుంటే భవిష్యత్తు తరాలకు ఉపయోగపడతాయని పిలుపునివ్వడం జరిగింది. సోలార్ సబ్సిడీ పథకమైన పీఎం సూర్య ఘర్ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దీని ద్వారా కరెంట్ బిల్లు ఆధా కావడమే కాక పర్యావరణాన్ని మరియు సహజవానులను కాపాడిన వాళ్ళం అవుతామని తద్వారా భావితరాలకు విద్యుత్తు అందివ్వచ్చని టీజీ రెడ్కో పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ కో జూనియర్ మేనేజర్ అరుణ్, ఫీల్డ్ ఆఫీ సార్ జగదీప్ రాము, స్కూల్ ప్రార్థన ఉపాధ్యాయులు, టీచర్స్, పేరెంట్స్ పాల్గొనడం జరిగింది.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం..!

**- ఆర్డీఓ మన్నే ప్రభాకర్ తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్.**

**సూర్య,ఎల్లారెడ్డి:**

ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్య మైన, రుచికరమైన భోజనం అందించాలని ఆర్డీవో మన్నే ప్రభాకర్, తాసిల్దార్ అల్లం మహేం దర్ కుమార్ అన్నారు శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని ఆర్డిఓ మన్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ పరిశీలించారు మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సూచించారు, మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని అని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు హెచ్చరించారు ఎల్లారెడ్డిలోని బాలుర ఉన్నత పాఠశాలను శనివారం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్యార్థులకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, ఆహార వస్తువులను బియ్యాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆయనతో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.



# న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం

**సూర్య ఇందూర్**

ప్రపంచ ధ్యాన దినోత్సవ సందర్భంగా శనివారం న్యాయవాదిద పరిషత్ మరియు ఆర్ట్ ఆఫ్ లీవింగ్ ఆధ్వర్యంలో అసోసియేషన్ హాల్లో ఘనంగా ధ్యాన దినోత్సవాన్ని జరిపారు ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయంగా ధ్యాన దినోత్సవం ఐక్యరాజ్య సమితి గుర్తించి ధ్యాన దినోత్సవం నిర్వహించడం అభినందనీయం ధ్యానం చేయడం ద్వారా సమాజంలో పెరుగుతున్న ఒత్తిళ్లు హింస ప్రేమిస్తున్న పరస్పర సంబంధాలను విశ్వాసం వంటి ఎన్నో సమస్యలను ధ్యానం ద్వారా ధ్యానం ద్వారా పరిష్కారాన్ని సూచిస్తుందని నిత్యజీవితంలో ప్రజలందరూ ధ్యానం నిత్యజీవితంలో అలవా



టుగా మార్చుకొని ఆ దిశగా ప్రశాంత జీవనం గడుపాలని కోరారు కార్యక్రమానికి అతిథిగా వచ్చేసిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి రాజరాని అగర్వాల్ మాట్లాడుతూ ధ్యానాన్ని ఏ విధంగా చేయాలి ధ్యానం చేస్తే లాభాలు ఏంది అని న్యాయవాదులకు వివరించి వారితో 15 నిమిషాలు ధ్యానాన్ని చేయించి అదేవిధంగా ప్రాణాయం యొక్క ప్రాముఖ్యత వివరించారు.... ప్రస్తుత సమాజంలో న్యాయవాదులు వారి నిజజీవితంలో పని ఒత్తిడి వల్ల డిప్రెషన్ బిపి షుగర్ ఇలాంటి ఎన్నో వ్యాధులతో బాధపడుతున్నారు... శరీరాన్ని ఏ విధంగా అయితే మనం శుద్ధి పరుస్తాము మన మనసును మన మెదడును శుద్ధి చేసుకునే యంత్రమే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మరియు , చీఫ్ లిగలేడు డిఫెన్స్ కౌన్సిల్ రాజ్కుమార్ సుబేదార్, న్యాయవాదులు సుదర్శన్ రెడ్డి అంకిత పులి జైపాల్ ప్రభాకర్ రెడ్డి గంగారాం మధుకర్ శ్రీమన్ సాదుల్ల ఆశా నారాయణ చరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ స్కూటీలో నాగుపాము ప్రత్యక్షం

**సూర్య, లింగంపేట్**



ఒకినవ ఎలక్ట్రిక్ స్కూటీలో నాగుపాము ప్రత్యక్షమైన ఘటన అయ్యపల్లి గ్రామంలో శనివారం వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి లింగంపేట్ మండలంలోని అయ్యపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ గోనె పర్వయ్య తన ఒకినవ ఎలక్ట్రిక్ స్కూటీని ఇంటి ముందర పెట్టి వ్యవసాయంలో పొలానికి వెళ్లాడు. తిరిగి వచ్చి స్కూటీకి చార్జింగ్ పెట్టేందుకు డిక్కీని లేపడంతో నాగుపాము తోక కనిపించింది. దాన్ని వైర్ అనుకోని పర్వయ్య గమనించగా అది వైరు కాదు పామని గ్రహించి చుట్టుపక్కల వారిని పిలవడంతో బ్యాటరీ పైకి లేపి చూడగా నాగుపాము కదులుతూ కనిపించింది. దాన్ని వెంటనే గ్రామస్తులు కర్రలతో డిక్కీలోనే ఒత్తి పట్టుకుని కొట్టి చంపారు.

## ఈనెల 23న ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీలు ఏర్పాటు

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాంతి పద్మారావు మాదిగ**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి లో ఎమ్మార్పీ ఎం.ఎస్.పి , అనుబంధ సంఘాల మీటింగ్ జరిగినట్లు రాష్ట్ర కార్యదర్శి పద్మారావు మాదిగ తెలిపారు, మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుల ఆదేశానుసారం శనివారం మీటింగ్ నిర్వహించారుఎల్లారెడ్డి మండలంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన కమిటీల ఎన్నుకోవాలని, ఎం ఎస్ పి జాతీయ నాయకుడు మండల నూతన కమిటీల ను ఎన్నుకోవడం కోసం, ఎన్నికలు జరపాలని మందకృష్ణ మాదిగ సామెల్ ని నియమించారు, ఎమ్మార్పీఎస్ యూనివర్సిటీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ నెల23న నూతన కమిటీలను ఎన్నుకుంటున్నామని తెలిపారు, ఎల్లారెడ్డి మండలంలోని ప్రతి గ్రామం నుండి ఐదుగురు చొప్పున నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ యొక్క సభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు మాదిగ, శివ నందం మాదిగ ఆగమయ్య మాదిగ, పరువయ్య మాదిగ ,సాయిలు మాదిగ, మాదిగ సాయిలు మాదిగ,తదితరులు పాల్గొన్నారు

## రెండు ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య మాక్లూర్**

అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు శనివారం పట్టుకున్నారు. మండలంలోని బోర్గం(కే) గ్రామ శివారులో గల వాగు నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారాన్న సమాచారం మేరకు రెండు మట్టి ట్రాక్టర్లను పట్టుకున్నమని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్లను మాక్లూర్ ఠాణాలో అప్పజెప్పమని అన్నారు.

## కార్గో సర్వీస్ కేంద్రం ప్రారంభం

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కార్గో సర్వీస్ కేంద్రాన్ని శనివారం డిపో మేనేజర్ సరిత దేవి, కార్గో ఏటీఎం పాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్గో సర్వీస్ ద్వారా రాష్ట్రంలోని నగరాల నుండి తమ వస్తువులను పార్సెల్ చేసుకోవచ్చని, బాన్సువాడ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు కార్గో సేవలను చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్గో ఇన్చార్జ్ ఇర్ఫాన్, ఏజెంట్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ హెూటల్ పై ఎక్సైజ్ అధికారుల దాడి మద్యం సేవిస్తుండగా కేసు నమోదు

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణంలోని స్థానిక బస్టాండ్ సమీపంలో ఒక ప్రైవేటు హెూటల్లో ముగ్గురు వ్యక్తులు మద్యం సేవిస్తుండగా సమాచారం అందుకున్న అధికారులు దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు ఎలా ఉన్నాయి కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో విజయ దుర్గా భవాని హెూటల్ శుక్రవారం రోజున కొందరు వ్యక్తులు మద్యం సేవిస్తుండగా అనుమతి లేకుండా మద్యం సేవించడం నేరమని విషయం తెలుసుకున్న ఎక్సైజ్ అధికారులు హెూటల్ పై దాడులు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నారు. అనుమతులు లేకుండా హెూటల్ ప్రాంగణంలో సేవిస్తూ హెూటల్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై విక్రమ్ తెలిపారు. అనుమతులు లేని ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో పెట్టుకొని ఏమైనా ఈవెంట్స్ నిర్వహిస్తే ఎక్సజ్ అధికారుల అనుమతి తప్పనిసరి అనిలేని యెడల చర్యలు తప్పన్నారు. ఈ దాడులు చేసిన వారి లో సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ కుమార్ ఇన్స్పెక్టర్ విక్రమ్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రిలింగ రామేశ్వర ఆలయాన్ని సందర్శించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి

**సూర్య నాగిరెడ్డి పేట్**



మండలంలోని తాండూర్ త్రిలింగ రామేశ్వర ఆలయాన్ని కామారెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ శనివారం సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ చరిత్రను ఆలయ కమిటీ సభ్యుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి ప్రాచీనమైన రాతి కట్టడమైన త్రిలింగ రామేశ్వరాలయం ఈ ప్రాంతంలో ఉండడం అనేది చాలా విశేషమని, మంజీరా నది తీరంలో వెలిసిన ఈ దేవాలయానికి ఎంతో మహిమ ఉన్నదని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆలయంలోని సూర్యకాంతి అద్భుతాన్ని చూసిన ఆయన దేశంలో చాలా తక్కువ దేవాలయాలలో మాత్రమే ఇలాంటి నిర్మాణ శైలి ఉంటుందని, అది మన జిల్లాలో ఉండడం మనకు గర్వ కారణమన్నారు. ఈ ఆలయాన్ని అన్ని హంగుల్లో అభివృద్ధి చేసినట్లయితే మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐకెపి ఐబి డిపిఎం సుధాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మ దత్తు, ఆలయ కమిటీ సభ్యులు రాజశేఖర్, వెంకన్న ఆలయ పూజారి మల్లికార్జునప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వివాహిత మృతి

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని నల్లమడుగు పెద్ద తాండకు చెందిన ధనవత్ కావేరి (26) అనే వివాహిత ఉరి వేసుకొని మృతి చెందిందని లింగంపేట ఎస్సై సుధాకర్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి మృతురాలి భర్త శ్రీనివాస్ గత తొమ్మిది నెలల క్రితం ట్రాక్టర్ బోల్తా పడి చనిపోయాడన్నారు. కావేరి తన పిల్లలతో పాటు నల్లమడుగు పెద్ద తండలో ఉంటుంద పేర్కొన్నారు. శనివారం ఉదయం తన ఇంట్లో చీరతో ఉరివేసుకొని చనిపోయిందన్నారు. తన కుమార్తె మరణం పై అనుమానం ఉందని మృతురాలి తండ్రి కిషన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామన్నారు.

## అనుభవం ఉన్న వారిని వ్రాత పరీక్ష రాయమనడం సిగ్గుచేటు

**- కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు**

**సూర్య కామారెడ్డి**



23 సంవత్సరాల అనుభవమున్న కాంటాక్ట్ ఏఎన్ఎం లను ప్రస్తుతం పరీక్ష రాసిన తర్వాతనే రెగ్యులర్ చేస్తామని చెప్పడం సిగ్గుచేటని కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎలాంటి రాత పరీక్ష నిర్వహించకుండా తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలోని కాంటాక్ట్ ఏఎన్ఎంలు మున్సిపల్ కార్యాలయం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఈ ఉద్యోగంలో చేరే సమయంలోనే పరీక్షలు రాసే ఉద్యోగంలో చేరడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తాము ఎన్నోసార్లు తమను రెగ్యులర్ చేయాలని కోరిన ఆ ప్రభుత్వం చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తాము రెగ్యులర్ అవుతామని ఎన్నో కలలకు కన్నామని ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ మాదిరిగానే వ్యవరిస్తుందన్నారు. ఏ పనిలోనైనా అనుభవం ముఖ్యమన్నారు. కామకు ప్రాక్టికల్ నాలెడ్జి ఉందని దాని ఆధారంగానే తమను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఏదో కారణం చెప్పి తమను ఈ ప్రభుత్వం తొలగించాలని చూస్తుందని, తమను రెగ్యులరైజ్ చేసే వరకు తాము ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, నాయకులు కొత్త నరసింహులు, ఆశా వర్కర్లు దీవెన, కవిత, అర్సియా, సంధ్యారాణి, స్వరూప, రేణుక, జోష్ణ దేవి, మౌనిక, విజయ, గంగమని, ఫ్లొరెన్స్, బాలబాయి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మ కంపెనీ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**- పీజేఆర్ కళాశాల ఛైర్మన్ కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి**




కామారెడ్డి పట్టణంలోని PJR స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో టాస్క్ తెలంగాణ అకాడమీ స్కిల్ ,ఎకనాలెడ్జ్ ఆధ్వర్యంలో ఎటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీ వారు దాదాపు 300 వందల మంది ఉద్యో గుల కొరకు అర్హత గల అభ్యర్థుల కొరకు ఉద్యోగమేళ ను నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యోగ మేలకు హాజరగు అభ్యర్థులు డిగ్రీ అర్హత కలిగి ఉండాలి డిగ్రీ స్థాయిలో ఏ గ్రూపులైనా విద్యను అభ్యసించి డిగ్రీ పాసై ఉండాలని PJR కళాశాల ఛైర్మన్ కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా PJR కళాశాల ఛైర్మన్ గురువేందర్ రెడ్డి మాట్లాడుతూ సోమవారం 23/12 /2024 రోజున PJRకళాశాలలో జరిగే ఈ మెగా రిక్రూమెంట్ డ్రైవ్ ను కామారెడ్డి పట్టణ ప్రాంత విద్యార్థులు అందరూ వినియోగించుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, డైరెక్టర్ గోపాల్ రెడ్డి, వైస్ సాగు ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ అభివృద్ధి దాతకు సన్మానం

**సూర్య బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఉన్న హర హర పుత్ర అయ్యప్ప ఆలయ అభివృద్ధికి తనవంతుగా సహకారం అందించిన సీనియర్ న్యాయవాది, మాజీ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అతిమాముల శ్రీధర్ను శనివారం అయ్యప్ప ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ ప్రతినిధి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారులు శాలువా కప్పి, స్వామివారి మెమొంటోను బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని, దాతల సహాయంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన మల్లన్నదేవుని ఉత్సవాలు

**- పాల్గొన్న విడిసి ప్రతినిధులు**

సూర్య కామారెడ్డి 05



కామారెడ్డి జిల్లా ప్రతి ఏటా జరిగే మల్లన్న ఉత్సవాలు ఈ సంవత్సరం కూడా దేవునిపల్లిలో మల్లన్న ఉత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ఘనంగా ప్రారంభమయ్యాయి మల్లన్న మేడాలమ్మ గొల్ల కేతమ్మలకు మైల బోనం కోసం దేవునిపల్లి నుండి పెద్దల ఇంటికి వెళ్లి తీసుకువచ్చి మైలపోలు కార్యక్రమం చేపట్టారు. అంగరంగ వైభవంగా బైండ్ల వారిచేత డోలు వాయిస్తూ పురోహితుల సమక్షంలో ఉత్సవం ప్రారంభించినట్లు వీడిసి అధ్యక్షుడు గూడేల్లి గంగారం తెలిపారు. ఆదివారం నుండి ప్రత్యేక కార్యక్రమాలతో పాటు



మల్లన్న దేవుని కళ్యాణము కార్యక్రమాలు ఉంటాయని గ్రామ పెద్దలు తదితరులు తెలిపారుఈ ఉత్సవాలు ప్రతి ఏటా నిర్వహిస్తారు.అందులో భాగంగా ఈసారి కూడా ఘనంగా నిర్వహించాలని పెద్దలు నిర్ణయించారు ఈ జాతర ఉత్సవాలకు దేవునిపల్లి చుట్టుపక్కల గ్రామాల నుండి అనేక మంది భక్తులు హాజరవుతారని వారు తెలిపారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి

**- పోక్సో కేసు నమోదు - యువకుడి అరెస్టు.**

సూర్య నాగిరెడ్డి పేట్

మైనర్ బాలికపై లైంగికంగా దాడి చేసిన ఓ యువకుడి పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన సంఘటన శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలో చోటు చేసుకున్నట్లు డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం... నాగిరెడ్డిపేట్ మండలం లోని తాండూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు, మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను ఈ నెల 5 కిడ్నాప్ చేసి హైదరాబాద్ లోని షాపూర్ నగర్ కు తీసుకెళ్లి బాలికపై లైంగికంగా దాడి చేసినట్లుగా ఆయన తెలిపారు. మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి వివాహం చేసుకుంటానని నమ్మించినట్టు ఆయన తెలిపారు. బాలిక కనిపించక పోవడంతో ఆమే తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా,బాలిక మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపినట్టు తెలిపారు. కాగా శనివారం బాలికను గోపాల్ పెట్ లో వదిలేసి బైక్ పై పారిపోతుండగా పోలీసులు పట్టుకున్నట్లు వారు తెలిపారు. లైంగిక దాడికి గురైన బాలికను భరోసా సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చి వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించామని తెలిపారు. ఈ మేరకు యువకునిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. వారి వెంట ఎస్సై మల్లారెడ్డి ఉన్నారు.

### ఈ నెల 23న ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీలు ఏర్పాటు.

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాంతి పద్మారావు మాదిగ**

సూర్య ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి లో ఎమ్మార్పీ ఎం.ఎస్.పి , అనుబంధ సంఘాల మీటింగ్ జరిగినట్లు రాష్ట్ర కార్యదర్శి పద్మారావు మాదిగ తెలిపారు, మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుల ఆదేశానుసారం శనివారం మీటింగ్ నిర్వహించారుఎల్లారెడ్డి మండలంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన కమిటీల ఎన్నుకోవాలని, ఎం ఎస్ పి జాతీయ నాయకుడు మండల నూతన కమిటీల ను ఎన్నుకోవడం కోసం, ఎన్నికలు జరపాలని మందకృష్ణ మాదిగ సామెల్ ని నియమించారు, ఎమ్మార్పీఎస్ యూనివర్సిటీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ నెల23న నూతన కమిటీలను ఎన్నుకుంటున్నామని తెలిపారు, ఎల్లారెడ్డి మండలంలోని ప్రతి గ్రామం నుండి ఐదుగురు చొప్పున నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ యొక్క సభను విజయవంతం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు మాదిగ, శివ నందం మాదిగ ఆగమయ్య మాదిగ, పరువయ్య మాదిగ ,సాయిలు మాదిగ, మాదిగ సాయిలు మాదిగ,తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ అంబేద్కర్ ను అవమానపర్చిన హెూం మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ బాగయ్య**

సూర్య కామారెడ్డి




పార్లమెంటులో అంబేద్కర్ను అవమానపరిచిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాదియాలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.శనివారం కామారెడ్డి జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు బి ఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు ప్రెస్ మీటింగు పెట్టుకోవడం జరిగింది ఈ విషయం కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన వాక్యాలు ఉద్దేశించి మాట్లాడడం యావత్తు భారతదేశం ఇవాళ తలదించుకోవాల్సిన విషయం అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని ఉద్రిక్తత చేస్తామని హెచ్చరి స్తున్నాం. పార్లమెంటులో అంబేద్కర్ గురించి మాట్లాడడం కాదు ఇదే కాకుండా దళితులను కూడా ఇది అవమానపరిచినట్టు కావున వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మా యొక్క డిమాండ్.కామారెడ్డి జిల్లా నుండి మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ భాగయ్య మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న,అంబేద్కర్ సంఘ సభ్యులు పి శివరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తూరు గంగాధర్, అంజయ్య, రవి, కే అశోక్, రాములు ఎంఆర్పిఎస్ కామారెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎం బాలమణి ఇద్దరు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను వృధాగా పడేయవద్దు

**-ఎంపీఓ మలహరి**

సూర్య, లింగంపేట్



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో శనివారం ఎంపీఓ మలహరి ప్లాస్టిక్ సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.గ్రామ పంచాయతీలోని ఇంటి పన్ను వసూలు చేయాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించి పంచాయతీకి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల సర్వే సందర్శించి సర్వేను వేగవంతం చేయాలని కార్యదర్శికి



సూచించారు. ప్లాస్టిక్ ను వృధాగా పడేయకుండా గ్రామపంచాయతీలో ఏర్పటు చేసిన ప్లాస్టిక్ సేకరణ కేంద్రంలో వేయాలని గ్రామ ప్రజలకు సూచించారు. వీరి వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి అశ్వక్, పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు తదితరులున్నారు.

## ప్రవేట్ హెూటల్ పై ఎక్సైజ్ అధికారుల దాడి మద్యం సేవిస్తుండగా కేసు నమోదు

సూర్య కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని స్థానిక బస్టాండ్ సమీపంలో ఒక ప్రైవేటు హెూటల్లో ముగ్గురు వ్యక్తులు మద్యం సేవిస్తుండగా సమాచారం అందుకున్న అధికారులు దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు ఎలా ఉన్నాయి కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో విజయ దుర్గా భవాని హెూటల్ శుక్రవారం రోజున కొందరు వ్యక్తులు మద్యం సేవిస్తుండగా అనుమతి లేకుండా మద్యం సేవించడం నేరమని విషయం తెలుసుకున్న ఎక్సైజ్ అధికారులు హెూటల్ పై దాడులు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నారు. అనుమతులు లేకుండాహెూటల్ ప్రాంగణంలో సేవిస్తూ హెూటల్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై విక్రమ్ తెలిపారు. అనుమతులు లేని ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో పెట్టుకొని ఏమైనా ఈవెంట్స్ నిర్వహిస్తే ఎక్సజ్ అధికారుల అనుమతి తప్పనిసరి అనిలేని యెడల చర్యలు తప్పన్నారు. ఈ దాడులు చేసిన వారి లో సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ కుమార్ ఇన్స్పెక్టర్ విక్రమ్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి క్రీడలకు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

సూర్య నాగిరెడ్డి పేట్





నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ మోడల్ స్కూల్ కు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలకు ఎన్నికైనట్టు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన సీఎం కప్ క్రీడల్లో ఇద్దరు విద్యార్థులు ఎండి,అబ్దుల్ సయీద్, ఎండి,అబ్దుల్ సమద్ లు వాలీబాల్ క్రీడల్లో తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు ఎంపికైయ్యారని ఆయన తెలిపారు. అలాగే అథ్లెటిక్స్ లో హార్డిస్ 110 మీటర్స్ లో మహేష్, మనోహర్ లు జిల్లా స్థాయిలో తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలకు ఎంపికైనట్టు ఆయన తెలిపారు. మోడల్ స్కూల్ నుంచి నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలకు ఎంపిక కావడం పట్ల మండల ప్రజలు ,ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తున్నారు.

## శ్రీనివాసన్ రామానుజన్ జయంతి సందర్భంగా మోడల్ స్కూల్లో గణిత దినోత్సవం

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి మోడల్ స్కూల్‌లో. శ్రీనివాసన్ రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవం నిర్వహించారు దీనిలో భాగంగా పాఠశాలలో గణితం గురించి ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎందరో విద్యార్థులు వారి వివిధ మోడల్స్ ను తయారు చేసి ప్రదర్శించి తమ ప్రతిభను చూపెట్టడానికి ముందుకు వచ్చారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి




బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గాంధీ, వైస్ ప్రిన్సిపాల్ జహంగీర్, మ్యాథమెటిక్స్ టీచర్స్ ప్రియదర్శిని, విద్యారమణ, సునీత,ఉపాధ్యాయులు రాజశేఖర్, లక్ష్మణ్ సింగ్, బలవంతరావు, కృష్ణ ,ప్రభాకర్, కార్తీక్, శివకుమార్, అనిల్ కుమార్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అధికారుల సమన్వయంతో కామారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపిస్తా

**మున్సిపల్ కమిషనర్ స్పందన**

సూర్య కామారెడ్డి

గత రెండు రోజుల క్రితమే కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఈ మధ్య శ్రీమతి స్పందన సూర్య దినపత్రికతో మాట్లాడుతూ కామారెడ్డి పట్టణం మున్సిపాలిటీ కీ ఎంతో పేరు ఉందని అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీల్లోముందు వరుసలో ఉందని దానిని స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ తో కలిసి అధికారుల సమన్వయంతో సిబ్బందితో అన్ని శాఖల అధికారులతో కలిసి పని చేస్తామని మున్సిపల్ కమిషనర్ స్పందన అన్నారు. ఇవాళ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆమెను కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చినట్లు ఆమె తెలిపారు.